ఫోన్ పోతే

సి.ఇ. ఐ.ఆర్

పోర్టల్‌లో

ఫిర్యాదు

చేయండి

పోలీస్ కమిషనర్

అంబర్ కిషోర్ ఝా

2 లో




సూర్య

దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం । 7 । సెప్టెంబర్ । 2024 । పేజీలు : 10




# రావయ్య...గణపయ్య



## తొలి పూజకు వేళాయే....

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్: వినాయక చవితి వచ్చేసింది. తొలి పూజలందుకునేందుకు లంబో దరుడూ సిద్ధమయ్యాడు. గణనాథుడు వాడవాడన కొలువుదీరే సమ యం అసన్నమైంది. ఆది దంపతుల ప్రియసుతుడు, సర్వ విఘ్నాలు తొలి గించే గణనాథుడు భూలోకంలో భక్తుల కోరికలు తీర్చేందుకు విచ్చేస్తున్నారు. ఆయన కు స్వాగతం పలికేలా మంటపాలను మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సారి మట్టి గణప తినే పూజించేందకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. పర్యావరణాన్ని కా పాడేలా తనను మట్టి రూపంలో కొలిచేందుకు సిద్ధమైన భక్తుల కోరికలు తీర్చాలన్న ఆకాంక్షతో వినాయకుడు భూమికి చేరను న్నాడు. ఈ సాయంత్రం నుంచి నవరాత్రులతో ఘనమైన పూజలందు కోనున్నారు. తీరొక్క ఫలహారం.... ఉండ్రాళ్ల నేపథ్యం... భజనలు తదితర ప్రత్యేక కార్యక్రమాలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుంది.





## దేశంలోనే అతిపెద్ద

# అడవి విధ్వంసం

ఈ విపత్తును కేంద్ర హోం మంత్రి దృష్టికి తీసుకెళ్తాం

వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి

బాధిత కుటుంబాల పరామర్శ

మేడారం అడవుల విధ్వంసాన్ని పరిశీలన

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు,

మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్

2 లో

# అక్రమ ఇసుక రవాణా ఆగేదెన్నడు...?

మండలంలో

విచ్చలవిడిగా

ఇసుక దందా...

చలి వాగు మానేరు వాగుల

వెంట ఇష్టానురీతిలో తవ్వకాలు

మామూళ్ల మత్తులో అధికారులు...

పలు గ్రామాలలో

మినీ జెసిబిలతో తవ్వకాలు...



టేకుమట్ల సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : టేకుమట్ల మం డలంలో అక్రమ ఇసుక రవాణా విచ్చలవిడిగా కొనసాగుతుంది చలి వాగు మానేరు వాగులలో ఇష్టాను రీతిలో తవ్వకాలు చేస్తూ ఇసుకను అక్రమంగా తరలిస్తూ కొంతమంది లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు

మిగతా 2లో..

# ఫోన్ పోతే సి.ఇ. ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి ,సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్: సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించ వద్దని... తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి సిసిఎస్ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 7427 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో 3998సెల్ ఫోన్లను గుర్తించి అందులో ఇప్పటి వరకు 2846 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేసినట్టు తెలిపారు. గత వారం రోజులుగా సిసిఎస్ పోలీసులు శ్రమించి మరో 102కు పైగా సెల్ ఫోన్ల ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ (జ్టిఇట//రీరీరీ.ఛ్ఫజీట.జౌశి.జీ) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్ స్పెక్టర్ అబ్బయ్య, ఐటీ కోర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్, ఎ. ఎస్. ఐ గోపాల్ రెడ్డి, ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ మాధవరావు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మేఘనాధ్, నర్సింహులు, రవీంద్రచారితో పాటు ఐటీ కోర్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# దేశంలోనే అతిపెద్ద అడవి విధ్వంసం

తాడ్వాయి ఆగష్టు 06మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వరద బాధిత ప్రాంతాల్లో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ శుక్రవారం పర్యటించారు. తాడ్వాయి మండలం జలగ లంచ వాగును పరిశీలించారు. అనంతరం తాడ్వాయి మేడారం అడవుల్లో ఇటీవల విధ్వంసానికి గురైన అటవీ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడి అటవీశాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కాలం నాటి భారీ వృక్షాలు సైతం నేల రాలయని 500 ఎకరాలు లక్ష మొక్కలకు పైగా నేలరాలి ఉంటాయని ఆయన భావిస్తున్నట్టు వెల్లడించారు.ఏ జాతి మొక్కలైతే విధ్వంసానికి గురయ్యాయో మరల ఆ జాతి మొక్కలను పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.దేశంలో ఎప్పుడు నాకు తెలిసినంతవరకు ఇలాంటి విపత్తు జరగలేదన్నారు.దీనిని కేంద్ర హోం మంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని నిపుణులతో అధ్యయనం చేయించాన్నారు. అంతే కాకుండా మేడారం తాడ్వాయి మార్గమధ్యలో దట్టమైన అడవి ప్రాంతంలో జరిగిన విపత్తును దేశం ఒక పాఠ్యాంశంగా తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.వరదల కారణంగా పేదలు రైతులు నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకోవడానికి ఈ ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందని. ప్రభుత్వాన్ని విమర్శించడానికి కాదని ఆయన వెల్లడించారు. అటు కేంద్ర ప్రభుత్వం గానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వం గానీ తక్షణమే స్పందించి ప్రకృతి వైపరీత్యా జరిగిన నష్టాన్ని అంచనా వేసి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అనంతరం నార్లాపూర్ గ్రామానికి చెందిన బర్ల కాపరి ఇటీవల పిడుగుపాటుతో మృతి చెందిన పుట్ట మహేష్ కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సహాయం,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయిస్తామని పిల్లలను స్కూల్లో చేర్పించే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీలు గరికపాటి మోహనరావు,అజ్మీర సీతారాం నాయక్,మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్ ధర్మారావు,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీర ప్రహ్లాద్,ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం,బిజెపి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి భర్త పురం నరేష్,మాజీ మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు,సభ్యత నమోదు ఇంచార్జి డెగల సలేందర్,పాపారావు, సిద్ధబోయిన సురేందర్,జిల్లా నాయకులు శ్రీకాంత్, కొర్నిబెల్లి సేనాపతి తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# అక్రమ ఇసుక రవాణా ఆగేదెన్నడు...?

మొదటి పేజీ తరువాయి..

**అక్రమ ఇసుక రవాణా నే వ్యాపారంగా...**


మండలంలోని కొంతమంది నాయకులు అక్రమ ఇసుక రవాణా నే వ్యాపారంగా ఎంచుకొని ఇసుక దందా కు పాల్పడుతున్నారు. మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా చలి వాగు 12 గ్రామాలను మానేరు వాగు ఒక గ్రామాన్ని తా కు తూ ప్రవహిస్తున్నాయి చలివాగును ఆనుకుని ఉన్న 12 గ్రామాల లో 10 గ్రామాల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి, ఇక మేజర్ గ్రామపంచాయతీ అయిన గర్మిళ్లపల్లి గ్రామ శివారులో ఉన్న మానేరు వాగు నుంచి 24 గంటలు అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. గత ఎనిమిది నెలల నుంచి మండలంలో ఇసుక దందా, విచ్చలవిడిగా కొనసాగుతున్న రెవెన్యూ అధికారులు కానీ,పోలీసులు కానీ,అక్రమ ఇసుక రవాణాను అదుపు చేయకపోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**మినీ జెసిబిలతో తవ్వకాలు...**

మండలంలోని కొన్ని గ్రామాలలో మినీ జెసిబి లను వాగులలోకి దింపి ఇష్టానుసారంగా తవ్వకాలు చేపడుతున్నారు, అర్ధరాత్రి మొదలుకొని తెల్లవారే వరకు మినీ జెసిబి ల సహాయంతో ఇసుక తవ్వకాలు చేపడుతూ పెద్ద మొత్తంలో ఇసుకను ఇతర జిల్లాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు మినీ జెసిబిల తో జరుగుతున్న తవ్వకాల గురించి మండలమంతా కోడై కూస్తున్న సంబంధిత అధికారులు అమ్మకు నిరత్తినట్లు వ్యవహరిస్తూ ఇప్పటివరకు ఒక జెసిబి ని కూడా పట్టుకున్న దాఖలాలు లేవు, కొంతమంది అక్రమార్కులు ఇసుక రవాణా లక్ష్యంగాఎంచుకొని రాత్రి పగలు తేడా లేకుండా ఇష్టానుసారంగా ఇసుకను కరీంనగర్ వరంగల్ హనంకొండ భూపాలపల్లి, జిల్లాలకు, పరకాల, లాంటి పట్టణాలకు తరలిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు.

**అక్రమ ఇసుక రవాణాకు కేరాఫ్ భూర్నపల్లి...**

మండలంలోని బూర్నపల్లి గ్రామం గత కొన్ని నెలలుగా అక్రమ ఇసుక రవాణాకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. బూర్నపల్లి గ్రామాన్ని ఆనుకుని ప్రవహిస్తున్న చలి వాగులో అక్రమ తవ్వకాలు చేపడుతూ ఇసుకను ఇతర



మండలాలకు జిల్లాలకు నిరంతరం తరలిస్తున్నారు. రేగొండ చిట్యాల గణపురం మండలాల నుంచి కొంతమంది ప్రతిరోజు బోర్నపల్లి శివారులోని చలివాగ్ నుంచి పెద్ద ఎత్తున ట్రాక్టర్లలో క్రమంగా ఇసుకను తరలించుకుపోతున్నారు. గత కొన్ని నెలలుగా బూర్నపల్లి గ్రామ శివారు నుంచి ఉదయం ట్రాక్టర్లలో రాత్రిపూట లారీలలో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని మండల ప్రజలు వాపోతున్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల ముందు నుంచే అక్రమ రవాణా..**

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన రెవిన్యూ, పోలీస్ స్టేషన్ల ముందు నుంచే ప్రతిరోజు అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతున్న అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. అక్రమ ఇసుక రవాణా ఇంత పెద్ద మొత్తంలో జరుగుతున్న సంబంధిత అధికారులు ప్రేక్షక



పాత్ర వహించడం అనేక అనుమానాలకు దారి తీస్తుంది.

**ఇసుక దందాను అరికట్టాలి...**

మండలంలో అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారంగా కొనసాగుతున్న ఇసుక దందాను అరికట్టాలని మండల ప్రజలు రైతులుకోరుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాగులలో ఇసుక తవ్వకాలు చేయడం వల్ల వేసవికాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జిల్లా అధికారులువెంటనే స్పందించి అక్రమ ఇసుక రవాణా కు అడ్డుకట్ట వేయాలని కోరుకుంటున్నారు.

**ఎవరిని అడిగిన ఏమ్మెల్యే పేరే**

ఇసుక రవాణా చేసే వ్యక్తులను ఆయా గ్రామాల ప్రజలు గానీ,అధికారులు గానీ ఇసుక రవాణాకు అనుమతులు ఉన్నాయని అడిగితే... భూపాలపల్లి నియోజకవర్గ స్థాయిలో ఎక్కడికైనా అవసరాల రీత్యా ఇసుకను తరలించుకోవచ్చని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారనీ సమాధానమిస్తున్నా పరిస్థితి మండలంలో ఉంది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు చెప్పడం వల్ల అధికారులు కూడా ఏం చేయలేక పోతున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఆర్థికసాయం అందజేత



గీసుగొండ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఊకల్ హవేలీ గ్రామంలో ఇటీవల మరణించిన కదం మధుర కుటుంబానికి ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డీ పంపిన ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు అందచేశారు.కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి, కొమ్ము శ్రీకాంత్, మాదాసి రాంబాబు, ఎంబాడి మహేందర్, బోయరాజు, కక్కెర్ల సుభాష్, నాగరాజు, జన్ను సుధాకర్, కదం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి పత్తి క్షేత్ర ప్రదర్శన

### పత్తి పంట సాగుపై రైతులకు పలు సూచనలు

### రైతు విస్తరణ అధికారి కాటంరాజు



పరకాల రూరల్ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్: పరకాల మండలం పైడిపల్లి గ్రామ శివారులో పత్తి పంట సాగు చేస్తున్న కొత్త రవీందర్ రెడ్డి సదానందం రైతుల ప్రత్యక్షేత్రాన్ని గ్రామ రైతు విస్తరణాధికారి కాటంరాజు రైతుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూపత్తి పంట లో రసం పిలిచే పురుగు ఉద్ధ ృతి ఎక్కువగా ఉన్నది. పచ్చ దోమ పేను, బంకఎక్కువగా ఉన్నందున. రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. అని తెలిపారు.గట్లపైన గడ్డి, కలుపు లేకుండా చూడాలి. ఎసిపేటు లీటర్ నీటికి 1.5 గ్రాములు కలుపుకొని స్ప్రే చేయాలని. రైతు విస్తరణాధికారి .కాటంరాజు రైతులకు తగు సూచనలు ఇచ్చారు. నాగారం క్లస్టర్ పరిధిలోని రైతులు పంటల సాగుపై రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న సమాచారం అందజేయాలని అన్నారు. తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## నడవ లేని స్థితిలో గోమాత

### ప్లాస్టిక్ పదార్థాలు తిని అవస్థ



తొర్రూరు సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు పట్టణంలో ప్లాస్టిక్ పదార్థాలు కవర్లు తిని నడవ లేని స్థితి లో ఉన్న గోమాత ను చూస్తే ప్రాణం విల విల కొట్టు కొన్నట్లు ఉన్నది .జీర్ణం కాక మళ్ళీ మేత కోసం మెయిన్ రోడ్డు పై వెళుతున్న గోమాత . పర్యావరణ మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులు రాజకీయనాయకులు అందరు కలిసి మూగ జీవాలు ను రక్షించాలని ప్లాస్టిక్ రహిత ప్రాంతం చేయాలని మానవతవాదులు కోరుకొంటున్నారు.ఎల్లో కలరు ట్యాగ్ చెవి కి ఉన్నది ఈ గోవు గోశాల కి చెందినది అని అన్నారు.

# గణపతి మండపాలకు అనుమతి తప్పనిసరి

### డోర్నకల్ సిఐ రాజేష్



డోర్నకల్ సెప్టెంబర్ 06: మేజర్ న్యూస్ (సూర్య): పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్దలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుం దామని డోర్నకల్ సిఐ రాజేష్ నాయక్ నిర్వాహకులకు తెలిపారు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని డోర్నకల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో డోర్నకల్ మండల పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహించే నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలు తెలిపారు.గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాల ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహ కులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్ల,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి ప్రతి మండపం వద్ద విధిగా సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.మండప నిర్వాహకులు పోలీసు వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# ఘనంగా కుడా చైర్మన్ ఇనగాల జన్మదిన వేడుకలు

### పిఎసిఎస్ చైర్మన్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో

### నిరుపేదలకు చీరల పంపిణీ



ఆత్మకూర్ సెప్టెంబర్ 06, (సూర్య న్యూస్): ఆత్మకూరు గ్రామ వాస్తవ్యులు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆత్మకూరు పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో కూడా చైర్మన్ పుట్టినరోజు వేడుకలను రవీందర్ గౌడ్ దత్తత తీసుకున్న మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి కూడా చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తిరుమలగిరి గ్రామంలో 100మంది నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గా రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుందని,గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ ఇస్తుందని,500 రూపాయలకే గ్యాస్ ఇస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మహిళలకు నెలకు 2500 రూపాయలు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉందని,రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచి,వార్డ్ మెంబర్లను కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఇప్పటివరకు తిరుమలగిరి గ్రామానికి 10 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, మరో 20 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మాజీ సర్పంచ్ బూర రాజేందర్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్, తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ రమా కుమారస్వామి,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మోరే నగేష్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మోరే బాలకృష్ణ, రాముడు గ్రామ ఉపాధ్యక్షులు కుసుంబా రాములు, తోగరు తిరుపతి,దూడం రమేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు వాసవి క్లబ్ రిపోటర్లకు చిరు సన్మానం

తొర్రూరు సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మండలం లోని జర్నలిస్టు (రిపోర్టర్)మిత్రులకు తొర్రూరు వాసవి వివిధ క్లబ్ బాధ్యులు వాసవి తొర్రూరు క్లబ్ వారి ఆధ్వర్యం లొ వివిధ పత్రిక లు టి.వి చానల్స్ లో రిపోర్టర్ లు గా ఉన్న ప్రముఖ వాసవి క్లబ్ సభ్యులు ఆర్య వైశ్యులు నవ తెలంగాణ తాటికొండ సదాశివ ఆంధ్రప్రభ ఇమ్మడి రాంబాబు ఆంధ్రజ్యోతి చౌడవరపు రాము సూర్య మహంకాళి వెంకటేశ్వర్లు మహానగరం లో నాళ్లం శ్రీనివాసు





పయనించే సూర్యుడు నవీన్ ప్రముఖ ఉర్దూ పత్రిక కే సెట్టి శ్రీనివాసు కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేక పోయిన టివి 9 బి వెంకటరమణ వార్త వజెనిపల్లి అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపినారు హాజరైన రిపోర్టర్ ల కు శాలువా కప్పి మెమెంటో తో అందజేసినారు.కార్య క్రమం లో వాసవి క్లబ్ రీజియన్ మచ్చ సురేష్ తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జల అనిల్ కుమార్ ఆర్య వైశ్య సంగం అధ్యక్షులు మచ్చ సోమయ్య కొమరవెల్లి లింగమూర్తి చిదిరాల కృష్ణమూర్తి గుండ వెంకటేష్ రే వూరి శ్రీనివాసు రెగూరి శ్రీను దారం మధు యువజన క్లబ్ సాయి చిదిరాళ నిఖిల్ పాల్గొన్నారు.

## దూరవిద్యను సద్వినియోగం చేసుకోవాలి



నెక్కొండ సెప్టెంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): అసలే బడికిపోని మధ్య లో బడి మానేసిన వారు దూర విద్యా విధానంలో తమ విద్యను పూర్తి చేసి ఉద్యోగ ఉపాధి రంగాలలో రాణించాలని నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ రంగారావు నెక్కొండ హైస్కూలులో శుక్రవారం తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అధ్యయన కేంద్రంలో పదవ తరగతి ,ఇంటర్మీడియట్ లో అడ్మిషన్లు కొనసాగుతున్నాయన్నారు. వివిధ కారణాలతో పాఠశాల విద్యను పూర్తి చేయలేని వారు పదవ తరగతిలో, పదవ తరగతి ఉత్తీర్ణులై ఇంటర్మీడియట్ కోర్సు చదవలేక ఆగిపోయిన వారు ఇంటర్మీడియట్ లో చేరాలన్నారు. మీ సేవా కేంద్రాలలో ఆన్లైన్ విధానాల్లో ప్రవేశం పొంది సంబంధిత పత్రాలను పాఠశాలలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ కో ఆర్డినేటర్స్ నర్సయ్య ,శ్రీదేవి లను సంప్రదించాలన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



కేసముద్రం, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల తహసీల్దార్ దామోదర్, ఎస్ఐ మురళీధర్ రాజ్ అన్నారు. కేసముద్రం స్టేషన్ సరస్వతి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో తయారు చేయించిన మట్టి వినాయక విగ్రహాలను తహసీల్దార్, ఎస్ఐ చేతులమీదుగా భక్తులకు శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దామోదర్, ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ..మట్టి వినాయక విగ్రహాల వల్ల జల కాలుష్యం కాకుండా నివారించవచ్చని అన్నారు. సరస్వతి జ్యువెలర్స్ వారు ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఈ వినాయక చవితి ఉత్సవాలను మట్టి విగ్రహాల తోనే జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యువెలర్స్ యజమాని తంగెళ్లపల్లి భాస్కర్, తంగెళ్లపల్లి నందయ్య, వోలం చంద్రశేఖర్, తవిడిశెట్టి లక్ష్మయ్య,బెజ్జం ప్రేమ్ కుమార్,చింత కరుణాకర్,సామల నర్సయ్య, వెంకటేశ్వర్లు, రాపోలు శంకరయ్య, నల్ల కిరణ్,బేతు సుధాకర్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



గోవిందరావుపేట, సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని చల్వాయి ఆదర్శపాఠశాలలో విధులను నిర్వహిస్తున్న భూక్య రవి (పిజిటి) ఈ విద్యా సంవత్సరానికి గాను ములుగు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రవి రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ఇలాంటి అవార్డులను అందుకోవాలని ఆశిస్తూ, ఈ మండలం నుండి ఒకే ఒక వ్యక్తికి ఈ అవార్డు దక్కిందని మొత్తం ములుగు జిల్లా నుండి 15 మంది ఎంపికైనారని, అలాగే ఉపాద్యాయ వృత్తిని స్వీకరించి అంకితభావంతో గత 10 సంవత్సరాలుగా అందరికి ఆదర్శంగా నిలుస్తూ జిల్లా స్తాయిలో కలెక్టర్ దివాకర.టియస్, కలెక్టర్ శ్రీ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా విద్యాశాఖాదికారి పాణిని చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నందుకు గాను పాఠశాల అధ్యాపక బృందం అభినందనలు తెలియచేసారు.



## నూతన రెవెన్యూ చట్టంపై ఎమ్మెల్యే రేవూరికి వినతి

### నూతన చట్టం రైతులకు ఉపయోగకరంగా ఉండాలి

### రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

గీసుగొండ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): ముసాయిదా నూతన రెవిన్యూ చట్టం 2024 రైతులకు మేలు జరిగేలా ఉండాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమి డి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని కలిసి మెమో రండం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా నూతన రెవిన్యూ చట్టం 2024 తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో రైతుల భూమి రికార్డు సమస్యలు గురించి గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న సమస్యను, గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిని సవరించి భూమి మోకా మీద ఉన్న యజమాన్యం ను గుర్తించాలని అన్నారు. సాదాబైనామాను అనేకమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని, తక్షణం రైతు భూమి సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ తరపున నూతన ఆర్ఓఆర్ చట్టంలో రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. ధరణి పోర్టల్ ను సవరణ చేసి, ప్రతి గ్రామానికి రెవెన్యూ ఉద్యోగిని నియమించాలని, రికార్డును భద్రత పరుస్తూ ప్రతి సంవత్సరం జమాబంది చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సర్వే నెంబర్ ను యూనిట్ గా తీసుకొని భూములు సర్వే చేయాలని, రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్ చేసుకునే ముందే ఏదైనా లోపాలు సవరించాలని అన్నారు.రైతులు బ్యాంకలో రుణం పొందినప్పుడు బ్యాంకు అధికారులు 1బి మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని, పాస్ పుస్తకం తీసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, జిల్లా కోశాధికారి సిర్ల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు వజ్ర రాజు, జెండా అంబయ్య, సాంబయ్య ,మహేందర్ పాల్గొన్నారు.

## ఈ నెల 9న హర్జ్యతండాకు సిఎం

### సిఎం రాక సందర్భంగా హర్జ్యతండాలో అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపిడిఓ కమలాకర్



గీసుగొండ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య): మండలములోని హార్జ్యతండా మోడల్ అంగన్వాడి కేంద్రానికి ఈనెల 9న సిఎం రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో గ్రామములో పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఎంపిడిఓ ఎయంవి కమలాకర్ తెలిపారు. గ్రామములో చేపడుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలతో పాటు అంగన్వాడీ కేంద్రం ను సుందరీకరణ ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఐసిడిఎస్ ,పంచా యతీరాజ్,రెవెన్యూ ఇతర శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలోని కిచెన్ గార్డెన్ పరిశీలించారు.గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటించారు. హర్జ్యా తండ లో సిఎం పర్యటన ముగిసే వరకు చేపట్టే పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు 20 మంది వివిధ గ్రామాల మల్టిపర్పస్ సిబ్బందిని,పర్యవేక్షణకు నలుగురు పంచాయితి కార్యదర్శులను నియమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో ప్లాంటేషన్ మేనేజర్ రమేష్, ఎంపీఓ అడేపు ప్రభాకర్, ప్రత్యేక అధికారి విజయ లక్ష్మి, పి అర్ ఏ ఈ సుధాకర్, ఎపిఓ చంద్ర కాంత్,పంచాయితి కార్యదర్శి శారద,అంగన్వాడి టీచర్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్న వైద్య సిబ్బంది

### ప్రతి వీధి పరిశీలించిన ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు



నెల్లికుదురు సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య) : ఇటీ వల కురిసిన భారీ వర్షాలకు పూ ర్తిగా విధ్వంసమైన గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య సిబ్బంది పనిచేస్తున్నా రని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి నందనాదేవి అన్నారు .శుక్రవారం మండ లంలోని రావిరాల గ్రామంలో డాక్టర్ నందనాదేవి ఆధ్వర్యం లో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ ప్రతి వీధిని పరిశీలించి,సిబ్బందితో శానిటేషన్ తోపాటుగా పైరిత్రం స్ప్రే నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా రావిరాల గ్రామంలో వైద్యశిబిరాన్ని నిర్వహిస్తూ ప్రజలకుఆరోగ్య భద్రతలు సూచిస్తూన్నామని అన్నారు.గ్రామంలోని ప్రజలకు వరద నుంచి వచ్చే అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు.గ్రామ ప్రజలకు ఎల్లవేళలా వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటుందనిభరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలోహెచ్ ఈ ఓ యాకయ్య,ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

## సుద్ధముక్కల పై వినాయక విగ్రహాల చిత్రీకరణ...!

### మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని

### ఉపాధ్యాయురాలు కాచవరపు సంధ్య ప్రచారం

చెన్నారావుపేట సెప్టెంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మైక్రో ఆర్టిస్ట్ కాచవ రపు సంధ్య సుద్ధముక్కల పై వినాయక విగ్రహాలను శుక్రవారం చిత్రీకరిం చింది. నేడు శనివారం గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వాడ వాడన మట్టి విగ్రహాలనే ప్రతిష్టించి పూజించాలని తన మైక్రో ఆర్టిస్టు ప్రతిభతో వినాయక విగ్రహం చిత్రంతో పాటు మట్టి విగ్రహాలను పూజించాలని, ఎకో ఫ్రెండ్లీ గణేష్, జై గణేష్ అంటూ సుద్ధముక్కల పై అద్భుతంగా చిత్రీకరించి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయురాలు సంధ్యను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తన మైక్రో ఆర్ట్ తో అద్భుతమైన కలలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు వివిధ కళా రంగాల పై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేడి రమేష్ గౌడ్, వల్ల వేణు, కొండపర్తి కృష్ణమోహన్, వైనాల రాజు, బద్రు, జున్నుతుల కవిత, బొజ్జ స్వప్న, కుండె రోజా రాణి, సృజన, పొగాకుల రోజా, కేతిడి గౌతమి,



దొంతి స్రవంతి, రోజా, లక్క శ్రావణి, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### పంట నష్టపరిహారం ఎకరాకు 50 వేలు చెల్లించాలి

### మృతులకు ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి

### బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ డిమాండ్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్): వరదల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎకరాకు 50 వేల నష్టం పరిహారం, మృతి చెందిన వారికి ఐదు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ ఆద్వర్యంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ములుగు జిల్లాలో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు బాధితులను ఓదార్చేందుకు బిజెపి నేతలు జిల్లాలో పర్యటించారు. జాతీయ కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నేతృత్వంలో జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మార్తనేని ధర్మరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు బృందం శుక్రవారం ములుగు జిల్లా లోని గోవిందరావు పేట, తాడ్వాయి, మండలాల్లో పర్యటించి వరదల బారిన పంట పొలాలను పరిశీలించారు. వరదల కారణంగా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో గుండ్లవాగు ఉధృతి కారణంగా సుమారు 100 ఎకరాలు పంట నష్టం జరిగిందని, రైతుల పొలాలలో ఇసుకమేటలు వేసి భారీ పంటనష్టం జరిగిన రైతులను కలిసి మాట్లాడి నష్టం జరిగినా రైతులకు నష్టపరిహారం అందించాలని సంబందిత అధికారులతో మాట్లడినారు. అనంతరం భారీవర్షాల కారణంగా పిడుగుపాటుకు గురి అయిన నార్లపూర్ గ్రామానికి చెందిన పుట్టమహేశ్ కుటుంబ సభ్యులకు పరమార్శించి వారికి ఆర్థిక సహాయం





అందించి మృతుడి కుటుంబ సభ్యులకు తక్షణమే 5 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని, సంబంధిత అధికారులుతో మాట్లాడి వెంటనే పరిహారం అందించి పేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అనంతరం మేడారం అడవిలో జరిగిన సంఘటన టోర్నోడులో మాదిరిగా భారీ గాలుల కారణంగా భారీ ఎత్తున అడవిలో చెట్లు నేలమట్టం కావడం పర్యావరణానికి పెద్దపెట్టు అని ఎలా జరిగింది అని ఫారెస్ట్ అధికారులను అడిగి తెలుసుకొని జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతామని అన్నారు. పర్యటన సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ భారీ వర్షాలు వరదల కారణంగా పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, వరదల కారణంగా చనిపోయున వ్యక్తుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేసియా వెంటనే అందించి వారికి తగు భరోసా కల్పించిన ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పంట నష్టం అంచనా ఇంతవరకు చేపట్టని ప్రభుత్వం ఇకనుంచి అయిన మేలుకోని రైతులను ఆదుకోవాలని భారతీయ జనతాపార్టీ డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అజ్మీరా సీతారాం నాయక్, ఆరూరి రమేశ్, అజ్మీరా ప్రహ్లాద్, కొత్త సురేందర్, రాజు నాయక్, జవహర్లాల్, రవింద్రాచారి, భర్తాపురం నరేశ్,జాడి వెంకట్, కృష్ణాకర్ రావు, రవిందర్ రెడ్డి, నగరపు రమేశ్, సుధాకర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి,మల్లెల రాంబాబు, గాదం కుమార్, మల్లేశ్, రాజశేఖర్,ఆకుల సత్యం, జనార్దన్, సత్యం,తిరుపతి రెడ్డి రాజ్ కుమార్, రవి రెడ్డి, రుద్రారపు సురేశ్, సతీష్, విజయలక్ష్మి, జ్యోతి, లక్ష్మణ్, సురేందర్, సురేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# గురువులపైనే గురుతర బాధ్యత



నెక్కొండ,సెప్టెంబర్ 06: సమాజానికి దిశా దశ నిర్దేశం చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని నెక్కొండ మండలం అప్పలరావుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .రవీందర్ అన్నారు. అప్పలరావుపేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునరంకితం కావాలని కోరారు. విద్యార్థులు సాధించిన విజయాల ప్రాతిపదికనే ఉపాధ్యాయుల సామర్థ్యాలను





అంచనా వేయడం జరుగుతుందని, విలువలతో కూడిన ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి చిరు కానుకలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, రవీంద్రనాథ్, గీత యాకయ్య, భూలక్ష్మి వెంకట్రాజం, దయాకర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## జల్ సంచయ్ జల భగీదరి కార్యక్రమం ప్రారంభం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సూర్య): ప్రధాన మంత్రి నరేంద్ర మోడి జల్ సంచయ్ జల భగీదరి కార్యక్రమమును ఆన్లైన్ ద్వార శుక్రవారం ప్రారంభం చేశారు. జల్ సంచయ్ జల భగీదరి కార్యక్రమము గుజరాత్ ప్రభుత్వము మరియు జల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారముతో ప్రారంభించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా అధికారులతో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో హాజరైనారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, ఈ కార్యక్రమములో భాగముగా నీటి హార్వెస్టింగ్ నిర్మాణాలు నిర్మించడం జరుగుతుందని తద్వారా ఇవి వర్షపు నీటిని సంరక్షిస్తాయి మరియు దీర్ఘఖాళిక నీటి స్థిరత్వాన్ని నిర్ధారిస్తాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమములో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసుధన్ రాజు, గ్రామిణాభివృద్ధి శాఖ, అడిషనల్ డి.ఆర్.డి.ఓ., శాంతకుమారి, డి.డి.భూగర్భ జల శాఖ వి సురేశ్, పంచాయతి రాజ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను, నయీమ్ నగర్ నాలా పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్: హనుమకొండ గుండ్ల సింగారంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు పాఠశాల ఆవరణలోని అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, ఆవరణ పరిసరాలు, అంగన్వాడీ కేంద్రంలోని గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు సూచించారు. నయీమ్ నగర్ వంతెన, నాలా విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను ఈఈ రాజయ్య, ఇతర అధికారులు కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్



కాటారం, సెప్టెంబర్ 06, మేజర్ సూర్య న్యూస్: ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని కాటారం సబ్ కలెక్టర్ మాయంక్ సింగ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. బాధ్యతలు స్వీకరించిన సబ్ కలెక్టర్ ను మండల అధికారులు అభినందించారు. రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీఓ అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాజేష్ రెడ్డి



చెన్నారావుపేట సెప్టెంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ఎస్ఐగా రాజేష్ రెడ్డి శుక్రవారం పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన గూడ అరుణ్ కుమార్ నర్సంపేట పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లారు. నర్సంపేట పోలీస్ స్టేషన్ నుండి చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చినట్లు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు. మండల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## కల్తీ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

### ఎక్సైజ్ సీఐ భాస్కర రావు




స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 6,మేజర్ న్యూస్(సూర్య): మద్యం షాపులవాళ్ళు కల్తీ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని షాపులు సీజ్ చేయడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ భాస్కర రావు హెచ్చరించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని మద్యం షాపులను శుక్రవారం సీఐ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మద్యం షాపుల యజమానులు ప్రభుత్వం ఖరారు చేసిన ధరకే మద్యం విక్రయించాలని తెలిపారు.బెల్టు షాపులకు అనుమతి లేదని అక్రమ మద్యం విక్రయించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఎక్కడైనా అక్రమంగా గుడుంబా తయారు చేయడం జరుగుతుంటే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మొహమ్మద్ దస్తగిరి,మొహమ్మద్ సలీమ్,సీహెచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈ దారి రహదారి కాదు నరకదారి...!

### అంతా గుంతల మయం

### పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

### ఎన్నిసార్లు పేపర్లలో వార్త కథనాలు వచ్చిన

### నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం

బయ్యారం సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా, బయ్యారం మండలం గంధం పల్లి గ్రామంలో మెయిన్ సెంటర్ నందు చెరువుకు సంబంధించిన కాలువ ఉంటుంది. ఆ కాలువ నుండి నీళ్లు వెళ్లే మార్గం లేక ఆ చెరువు వాటర్ అంతా ప్రధాన రహదారిపై ప్రవహిస్తుండగా వెహికల్స్ వెళుతున్నప్పుడు వస్తున్నప్పుడు రోడ్డు డ్యామేజ్ అవుతుంది ఆ కాలువకు మరమ్మత్తులు చేయించే నాధుడు లేకపాయ...గత ప్రభుత్వంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఇరుప మమత తన సొంత డబ్బులతో రెండు మూడుసార్లు మనుషులతో శుభ్రం చేయించి చెరువు వాటర్ ను బయటకు పంపించడం జరిగింది. సర్పంచుల పదవీకాలం అయిపోయినాక ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడిచింది. వాహనదారుల ప్రాణాలు పోతున్న పట్టించుకోవడం లేదు ప్రధాన రహదారిపై ఉన్న గుంతలకు శాశ్వత పరిష్కారం





దొరకడం లేదు బయ్యారం పిఎస్ సీఐ రవికుమార్ సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి ఎస్పీ గారి ఆదేశాల మేరకు కొంత మరమ్మతులు చేయించడం జరిగింది. అయినా ఇల్లందు ప్రధాన రహదారి గంధంపల్లి సెంటర్ నందు పూర్తిగా డామేజ్ అయింది. గ్రామపంచాయతీలలో నిధులు లేక స్పెషల్ ఆఫీసర్ల జేబు లు ఖాళీ.... రోడ్డుకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు దక్కుతుంది. ప్రధాన రహదారిపై ఎమ్మెల్యేల కానవాయి ఎంపీల కానవాయి తరచూ తిరుగుతూ ఉంటాయి. భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు ఇసుక టిప్పర్లు బొగ్గు లారీలు తరచూ అతి వేగంగా తిరుగుతూ ఉంటాయి. రహదారికి మోక్షం ఎప్పుడో అధికారులు పట్టించుకునే పాపన పోలే, రాజకీయ నాయకులు పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఈ గుంతల వల్ల ప్రజలు ఎన్నో ప్రాణాలు కోల్పోయారు రాత్రి సమయంలో రోడ్డు గురించి అవగాహన లేని వాహనదారులు అతివేగంగా వచ్చి సడన్ బ్రేక్ వేయడం వల్ల బండ్లు తిరిగి పడిపోతున్నాయి, అయినా ప్రభుత్వం, అధికారులు పట్టి పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా మహబూబాద్ జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చొరవ చూపించి ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని,సెంటర్ పక్కనే ఉన్న చెరువుకు సంబంధించిన కాలువను శుభ్రం చేయించాలని, వాహనదారులు గంధం పల్లి కొత్తపేట గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చిట్టి చేతులతో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు

### వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణ హితంగా జరుపుకోవాలి

### ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ

చెన్నారావుపేట సెప్టెంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యవరణానికి కలిగే నష్టాలు ఎలాంటివో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అందుకే పర్యావరణ సంరక్షణలో భాగంగా మట్టి గణపతులనే పూజించాలని మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల చిట్టి చేతుల ద్వారా మట్టి గణపతులను తయారు చేయించారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ ఇన్చార్జీలు గజవెల్లి సుందర్, వీరగోని స్వప్న ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందంగా ఆకర్షణీయంగా వివిధ రకాల ఆకులు, వస్తువులతో అలంకరణ చేసి తయారు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ కుల, మత బేధాలు లేకుండా అన్ని మతాలు ఒక్కటే అని, విద్యార్థులంతా ఐకమత్యంగా ఉండి పండుగలు, పర్వదినాలను కలిసి మెలిసి జరుపుకోవాలన్నారు. రసాయనాలతో చేసిన విగ్రహాలను కాకుండా వినాయక విగ్రహాలను మట్టితోనే తయారు చేయాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులను గ్రామస్తులను మట్టి విగ్రహాలనే వాడే విధంగా సూచించాలన్నారు.కృత్రిమ రంగులతో తయారుచేసిన వినాయకులను చెరువులలో నిమజ్జనం చేయటం ద్వారా జలరాశులకు నష్టం సంభవిస్తుందని నీరు కలుషితమవుతుందని బయాలజీ ఉపాధ్యాయుడు రాగి శశిధర్ అన్నారు. భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో ప్లాస్టిక్ వస్తువులను వాడరాదని, ప్లాస్టిక్ తో వాతావరణం



కలుషితమవడమే కాకుండా ప్రజలు అనారోగ్యం బారిన పడతారని పర్యావరణ హితమైన వస్తువులను వాడి ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఉత్తమంగా ఎంపికైన గణపతి విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.సీనియర్ విభాగంలో కీర్తన, ద్రాక్షాయని, కోటి జూనియర్ విభాగంలో విగ్నేష్, స్వప్న, శశాంత్ అండ్ పార్టీ ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. జడ్జిలుగా సునీత, మాధవి, రమాదేవి, సతీష్ కుమార్ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, సంతోష్ కుమార్, శశిధర్, పిన్నింటి బాలాజీ రావు, మాధవి, ఉదయ్ కుమార్, మొగిలి, సుందర్, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, స్వప్న, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జాహేద్ పాల్గొన్నారు.

## విషవ్యాధులు ప్రబలకుండా ముందస్తు వైద్య శిబిరాలు

### దోమల నివారణ చర్యలను వివరించిన అధికారులు

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్): జిల్లావ్యాప్తంగా సీజనల్ వ్యాధుల నియంత్రణ దృష్ట్యా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ములుగు మండలం చిన్న గుంటూరు పల్లెలో డాక్టర్ రవళి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తనిఖీ చేయడం జరిగింది. అంతకు ముందు గ్రామంలో వీధుల వెంబడి పర్యటించి 20 ఇళ్లను వైద్యురాలు డాక్టర్ రవళి ఏఎన్ఎం ఉమా, తిరుపతమ్మ లతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లం అప్పయ్య నీరు నిల్వ ఉన్న పాత్రలను, దోమ యొక్క



లార్వా ఉందా లేదా అని పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో ఐదు ఇళ్లల్లో లార్వా ఉన్నట్లు గుర్తించి ఆశాను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మందలించడం జరిగింది. అలాగే సంబంధిత ఇంటి యజమానులకు, కుటుంబ సభ్యులకు లార్వా యొక్క పెరుగుదల, వాటి వల్ల దోమలు పెరిగి వ్యక్తుల అనారోగ్యానికి కారణమవుతుందని అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం సీతారామాంజనేయ అన్నదాన ఆశ్రమం దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 25 మందికి వైద్యం అందజేయడం జరిగింది. వీరిలో ఎవరికి జ్వరం లేదని బిపి షుగర్ ఇళ్ల నొప్పులు మాత్రమే



ఉన్నట్లు డిఎం ఎన్ హెచ్ఓ గుర్తించారు. జిల్లాలో నిర్వహిస్తున్నాం మొత్తం క్యాంపులు ఇప్పటివరకు 197 క్యాంపు నిర్వహించగా 9158 ఓపి చూసి అందులో కేసులు 965 గా గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమా, తిరుపతమ్మ, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, ఆశ కవితలు పాల్గొన్నారు

# మట్టి విగ్రహాలను పూజిద్దాం..

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్): మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణను పరిరక్షించడంతోపాటు వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలను కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తన ఛాంబర్లో బాల సదనం బాలికలకు, అంగన్వాడీ టీచర్లకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ గణేష్ ఉత్సవాల సందర్భంగా





శుభాకాంక్షలు తెలిపారు. ఆ విఘ్నేశ్వరుడు మీ జీవితాల్లో ఎలాంటి విఘ్నాలు లేకుండా శుభం కలిగేలా ఆశీర్వాదం ఉండాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనక విగ్రహాలతో వాతావరణ కాలుష్యంతో చిన్న వయసులోనే క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, వ్యాధులు వస్తున్నందున ప్రజలు ఇప్పటినుండి మార్పులు చేపట్టి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం అందించాలని అన్నారు. మట్టి వినాయకులు పెడితే ఆశీర్వాదం పుణ్యం ఎక్కువ ఉంటుందని, అందరూ మట్టి వినాయకులు పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా, సీడీపీఓ శిరీష, సూపర్వైజర్ కావ్య, చిల్డ్రన్స్ హోం సూపరింటెండెంట్ సుమతి, చైల్ ప్రొటెక్షన్ అధికారిణి కృష్ణవేణి, ఏవోటీలు, చిల్డ్రన్హోమ్ బాలికలు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే తల్లి పిల్లల ఆరోగ్యం

### ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ

చెన్నారావుపేట సెప్టెంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): పోషకాహారంతోనే తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పోషణ మాసం సందర్భంగా పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం మూలంగా రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు, ధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలు, పాలు, గుడ్లు, పండ్లతో పోషణ మాసాన్ని ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం



కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దేవమ్మ, మేడి సరోజ, శౌరీలు, విజయ, సునీత, మంజుల, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం ప్రాథమిక అంచనాలను ప్రభుత్వానికి అందజేత

### 1540 ఎకరాల్లో పంట నష్టం: జిల్లా వ్యవసాయ అధికారి సురేష్



ములుగు, సూర్యప్రతినిధి సెప్టెం బర్ 6 (మేజర్ న్యూస్ సూర్య): భారీ వర్షాల కారణంగా మూడు మండలాల్లో దెబ్బతిన్న పంటలు, ప్రాథమిక అంచనా వివరాలు ప్రభు త్వానికి పంపడం జరిగినదనిజిల్లా వ్యవసాయ అధికారి వి. సురేష్ కు మార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మూడు మండలాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. మూడు రోజుల పాటు ఏకధాటిగా కురిసిన వర్షంతో వరి పంట నీటిలో మునిగిపోవడం, ఇసుక మేటలు వేయడంతో రైతులు వరి పంట కోల్పోయారు. వర్షం కారణంగా దెబ్బతిన్న పంటల రైతులను అన్ని విధాలుగా ఆదుకోడానికి ప్రభుత్వం నివేదికలు కోరినదని, జిల్లాలో సెప్టెంబర్ మొదటి వారంలో భారిగా కురిసిన వర్షాలకు గోవిందరావుపేట మండలంలో 485 రైతులకు చెందిన 610 ఎకరాల వరి పంట దెబ్బతినగా, తాడ్వాయి మండలంలో 625 రైతులకు చెందిన 900ఎకరాలు, ఏటూరునాగారం మండలంలో 20 రైతులకు చెందిన 30 ఎకరాల వరి పంట, జిల్లా లోమొత్తం1130 రైతులకుచెందిన 1540 ఎకరాలాలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని ప్రభుత్వానికి పంపడం మైనదని జిల్లా వ్యవసాయ అధికారి వి. సురేష్ కుమార్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తిరణ అధికారి పంట నష్టం జరిగినపొలాలను పరిశీలించి 33 శాతం కన్నా ఎక్కువ పంట నష్టం జరిగిన రైతుల వివరాలు సేకరిస్తున్నామని ఆయన తెలిపారు.

## రైల్వే పెట్రోల్ మెన్‌లకు సన్మానం



కేసముద్రం, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇంటికన్నె గ్రామ సమీపంలో గల రైల్వే ట్రాక్ కొట్టుకుపోయిన విషయం పాఠకులకు విధితమే. దీంతో పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించిన పెట్రోల్ మెన్ లు వెంటనే అప్రమత్తమై విషయాన్ని రైల్వే ఉన్నతాధికారులకు చేరవేసి రైళ్ల ప్రమాదాన్ని నివారించి రైల్వే అధికారులు, ప్రయాణికులు ,ప్రజల మన్ననలు పొందారు. శుక్రవారం జాతీయ జర్నలిస్టు దినోత్సవం సందర్భంగా పెట్రోల్ మెన్ లను టియూడబ్ల్యూ జెహెచ్ 143 కేసముద్రం మండల అధ్యక్షులు ఎసల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో వారిని అభినందించి ఘనంగా సన్మానించారు.ప్రజల ప్రాణాలను కాపాడడంలో వీరి పాత్ర అమోఘమని వీరిని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గాజుల రవి, వేల్పుల రేవంత్,రవిచంద్ర, పెట్రోల్ మెన్ లు ధరావత్ రమేష్,లకావత్ నరేష్, మేటు వల్లం రమేష్,ఎండీ మైనోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: రైతు రుణమాఫీ జరగని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు గ్రూపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో రైతు రుణమాఫీ కానీ కుటుంబ సభ్యులు గ్రూపింగ్, వ్యవసాయ రుణాలు రెన్యూవల్, ఎరువులు, పామాయిల్ పంట సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన, బ్యాంకర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలని అన్నారు. జిల్లాలో 32009 మంది రైతులకు మూడు విడతల్లో 203.91 కోట్ల రుణమాఫీ జరిగిందని అన్నారు. రుణమాఫీ కాని రైతులు 4156 మంది ఉన్నారని, అట్టి రైతులు కానీ వారి కుటుంబ సభ్యులు సమాచారం లభించని కారణంగా రుణమాఫీ కాలేదని, సర్వే ప్రక్రియ జరుగుతున్నదని ఇప్పటి వరకు 2 వేల మంది విచారణ పూర్తి అయిందని, మిగిలిన రైతుల గ్రూపింగ్ ప్రక్రియ ఈ నెల 10వ తేదీ వరకు పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల గ్రూపింగ్ ప్రక్రియ ప్రభుత్వ పోర్టల్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రుణాలు తీసుకున్న రైతులు వంటరి వాళ్లు కావడం, కుటుంబ సభ్యుల వివరాలు లభించకపోవడం, ఆధార్ మ్యాపింగ్ కాకపోవడం వల్ల అలాంటి వారికి రుణమాఫీ జరగలేదని, అలాగే ఒకే ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా



నంబర్లు ఒకటే ఉన్న రైతులను గుర్తించాలని బ్యాంకర్లుకు సూచించారు. అలాంటి ఇబ్బందులున్న రైతులను గుర్తించి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని, రైతులను బ్యాంకులకు త్రిప్ప కోవద్దని అన్నారు. ఎరువుల లభ్యత గురించి మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని తెలిపారు. 3896 టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నా



రు. ఎరువుల నిల్వాలు తనిఖీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాకు 2 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం కేటాయించగా ఇప్పటి వరకు 1024 ఎకరాలు గుర్తించామని, 203 ఎకరాల్లో పూర్తి అయినట్లు తెలిపారు.పామాయిల్ పంట సాగుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తున్నదని రైతులకు అవగాహన కల్పించి పంట సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా ఉద్యాన వన శాఖాధికారి సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, వివిధ బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులనే పూజించాలి



## మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్: వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందువల్ల కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు. శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్ని చైతన్యపరిచే విధంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, వరంగల్ ఆర్. సునీత మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షించాలని తెలిపారు. అలాగే తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారి ఆర్. సునీతతో పాటు ఈఈ ఎం. సుభాష్ నాయక్, ఏఈఈ , సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితికి ఏర్పాట్లు పూర్తి

### స్వయంభు గణపతి ఆలయానికి తుది మెరుగులు



నెక్కొండ సెప్టెంబర్ 06: నెక్కొండ మండలంలో వినాయక చవితి పర్వదినం వేల పూజలు అందుకునేందుకు ఆలయాలు గణపతి మండపాలు ముస్తాబవుతున్నాయి. మండల కేంద్రంలోని స్వయం భు గణపతి గా ప్రతిష్టించబడి దశాబ్ద కాలంగా సేవలు అందుకుం టున్న స్వామి వారిని శనివారం భక్తిశ్రద్ధలతో శాస్త్ర విధానంలో కొలిచేందుకు నిర్వాహకులు ఘనంగా ఏర్పాట్లు నెక్కొండ మండల కేంద్రంలోని ఎఫ్ సి ఐ చల్ల గోదాములలో స్వయంభు గణపతి మూలవిరాట్టు పూజలందుకునేందుకు సర్వం సిద్ధమైంది. చల్లా శ్రీనివాసరెడ్డి లింగారెడ్డి సోదరులు ఇక్కడ గోదాములు నిర్మాణం చేపడుతున్న క్రమంలో 20 అడుగుల లోతులో గణపతి మూలవిరాట్ లభ్యమైన సంగతి ఈ స్వామి వారిని నిర్మాణానికి ముందే ప్రతిష్టించి చల్ల శ్రీనివాసరెడ్డి కుటుంబీకులు తమ భక్తిని చాటుకున్నారు. స్వయంభు గణపతి మహిమాన్వితమైన స్వామిగా ప్రసిద్ధికెక్కారు. ఆటంకాలను తొలగించి కోరిన కోరికలను శీఘ్రంగా నెరవేర్చే స్వామికి ఇక్కడ ఎలాంటి లోటు లేకుండా నవరాత్రుల పేరిట తొమ్మిది రోజులపాటు అభిషేకాలు హోమ్ పూజలు చేయడం ఆలయ ప్రాంగణాన్ని రంగులతో సుందరంగా తీర్చిదిద్దారు.ఆబాల గోపాలంతో గణనాథుడు పూజలు అందుకునే తరుణం సమీపించిన వేల నెక్కొండలోని శ్రీ స్వయంభు గణపతి దేవాలయం కూడా తుది మెరుగులు దిద్దుకుని భక్తులకు స్వామివారి దేదీప్యమానంగా దర్శనం ఇవ్వనున్నారు. చల్లా శ్రీనివాసరెడ్డి చల్ల లింగారెడ్డి సోదరుల ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన ఇక్కడ స్వామివారికి పంచామృత విశేషాలు అభిషేకాలు నిర్వహించి వరసిద్ధి వినాయకుని ప్రతిష్టించి పూజలు చేపట్టనున్నారు.



## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 06, మేజర్ న్యూస్: పర్యావరణాన్ని పరిరక్షించే మట్టి వినాయకులను పూజించాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద పిలుపునిచ్చారు.శుక్రవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం లో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ సునీత పాల్గొని వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మట్టి విగ్రహాలతో గణపతి పూజలు చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వపరంగా చేపడుతున్న కార్యక్రమం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు . పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు 2,000 మట్టి విగ్రహాలు సరఫరా చేయడం జరిగిందని వివిధ ఏరియాలో కూడా ప్రజలకు మట్టి విగ్రహాలు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లనుందని కలెక్టర్ తెలిపారు. ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలను పూజకు వినియోగించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు




## అవుట్ పేషెంట్‌లకు ఇన్ పేషెంట్లకు మెరుగ్గా వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### టిఫా స్కానింగ్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 6 (మేజర్ న్యూస్ సూర్య): అవుట్ పేషెంట్ లకు ఇన్ పేషెంట్లకు మెరుగ్గా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ వైద్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తన ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలు, నేషనల్ హెల్త్ మిషన్ లో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై వైద్యాధికారులతో రివ్యూ నిర్వహించారు. ముందుగా వర్షాకాలం కొనసాగుతున్నందున ఈ కాలంలో వచ్చే వ్యాధులకు సంబంధించిన కార్యక్రమం పైన సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ నీ ప్రస్తుత డెంగ్యూ కేసులు మలేరియా కేసులు ఎక్కడ నమోదవుతున్నాయి వాటిని ఏ విధంగా పర్య వీక్షిస్తున్నార, ప్రస్తుతం ఎన్ని కేసులు ఉన్నవి ఇకముందు ఏవిధంగా కార్యాచరణ తయారు చేసుకుంటున్నారని సమీక్షించగా, జిల్లాలో ప్రతి గ్రామంలో ఆశా ద్వారా అవగాహన కార్యక్రమం ఇంటింటి లార్వా సర్వే వైద్యాధికారుల మెడికల్ క్యాంప్స్ గ్రామపంచాయతీ లచే సానిటేషన్ యాక్టివిటీ చేస్తున్నామని ప్రోగ్రాం ఆఫీసర్ తెలిపారు. నేషనల్ ప్రోగ్రాం అయిన అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్ ని షుగర్ బీపీ క్యాన్సర్ పాలియేటివ్ కేర్ ఎల్డర్లికేర్ కార్యక్రమాల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం జిల్లాలో 16 వేల మంది బీపీ మందులు వాడుతున్నట్టు 4000 మంది షుగర్ మాత్రలు వాడుతున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ వివరించడం జరిగింది. ఇతర ప్రోగ్రామ్స్ అయినా మాత శిశు సంరక్షణ కార్యక్రమం, పిల్లల టీకా కార్యక్రమాలను కూడా సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్ లైన డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్లను కలెక్టర్ సమీక్షించడం జరిగింది. డి ఎం అండ్ హెచ్ ఓ అన్ని ప్రోగ్రామ్స్ పైన వివరంగా కలెక్టర్ కు తెలియపర్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యాధి ఏ ప్రాంతంలో ఎక్కువగా నమోదవుతుంది దానికి గల కారణాలను విశ్లేషించాల్సిందిగా రిపోరట్స్ సంబంధిత వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రతి మెడికల్ ఆఫీసర్ విధులకు సక్రమంగా హాజరవుతూ ప్రజలతో మంచిగా ప్రవర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్, డాక్టర్ భవ్యశ్రీ లు పాల్గొన్నారు.





# గీసుగొండ పి.ఎచ్.సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు

### ఉచిత వైద్య పరీక్షలు ,మందుల పంపిణీ

### పరిశుభ్రతతోనే ఆరోగ్యం: వైద్యాధికారి డాక్టర్ దేవేందర్

గీసుగొండ సెప్టెంబర్6 మేజర్ న్యూస్ (సూర్య): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుగొండ పరిధిలోని అన్ని గ్రామాలలో డ్రై డే కార్యక్రమంతో పాటు గంగదేవి పల్లి, విశ్వనాధపురం, నందనాయక తండా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దేవేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి ఆశా కార్యకర్తలు ,వైద్య సిబ్బంది వెళ్లి ఫీవర్ సర్వే తో పాటు డ్రైడే కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు.నంద నాయక్ తండా గ్రామంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సదానందం 39 మందికి పరీక్షలు నిర్వహించి, డెంగ్యూ, మలేరియా కిట్ల ద్వారా నలుగురికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. విశ్వనాధపురం గ్రామంలోని వైద్య శిబిరంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ జాబిల్లి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.శిబిరంలో 67 మందికి పరీక్షలు నిర్వహించమని, జ్వరము వచ్చిన వారికి డెంగ్యూ మలేరియా కిట్లు ద్వారా 7 గురికి రక్తనమోనాలు తీసుకొని పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు పేర్కొన్నారు.గంగదేవి పల్లి గ్రామంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ మమత 46 మందికి పరీక్షలు చేసి



ఉచితముగా మందులు పంపిణీ చేశామన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరాల్లో డాక్టర్ జాబిలి, డాక్టర్ మమత, సి హెచ్ ఓ మధుసూదన్ రెడ్డి, ఏఎన్ఎంలు రత్నవల్లి, సదాలక్ష్మి,సుహాసిని, కల్పన,రూతు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన గిరిజన యువకుడు కొర్ర బాలు

### అభినందిస్తున్న పలువురు



చెన్నారావుపేట సెప్టెంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఎల్లాయ గూడెం గ్రామ శివారు కొర్ర తండాకు చెందిన గిరిజన యువకుడు కొర్ర బాలు ఇండియన్ ఇనిస్ట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఇండియన్ స్కూల్ అఫ్ మైన్స్) ధన్ బాద్ నుంచి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ఆప్టిమైజషన్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్ అనే అంశం పై డాక్టరేట్ పట్టాను పొందాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన కొర్ర చత్రు-పూలమ్మ కుమారుడు కొర్ర బాలు ఎం హెచ్ ఆర్ డి నుండి నేషనల్ ఫెలోషిప్ కు ఎంపికై ప్రొఫెసర్ వివేకానంద ముఖర్జీ గైడేన్సులో 'అమెండెడ్ వెర్సిఒన్స్ అఫ్ స్టూడెంట్ సైకాలజీ బేస్డ్ ఆప్టిమైజషన్ అల్గోరిథం ఫర్ డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ ఆలోకేషన్ ఇన్ రేడియాల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ' అనే అంశం పై పరిశోధనకు గాను ధన్ బాద్ లోని నేషనల్ ప్రెస్టీజియస్ ఇండియన్ ఇనిస్ట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఇండియన్ స్కూల్ అఫ్ మైన్స్) ధన్ బాద్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నందు డాక్టర్ అఫ్ ఫిలాసఫీ డిగ్రీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను అందుకున్నాడు. రీసెర్చ్ స్టూడెంట్ గా ఇంటర్నేషనల్ ప్రెస్టీజియస్ జర్నల్స్ లో తన రీసెర్చ్ టాపిక్ పై సిక్స్ రీసెర్చ్ ఆర్టికల్స్ ని పబ్లిష్ చేసాడు. ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీశైలం గవర్నమెంట్ పాలిటెక్నిక్ లో డిప్లొమా డిగ్రీ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లో పట్టభద్రుడయ్యారు. తెలంగాణ లోని కాకతీయ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ లో బ్యాచిలర్ డిగ్రీ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్లో పట్టభద్రుడయ్యారు. ఝార్ఖండ్ లోని ఐఐటీ ధన్ బాద్ లో మాస్టర్ డిగ్రీ ఇన్ పవర్ సిస్టమ్ ఇంజనీరింగ్ లో పట్టభద్రుడయ్యారు.అతను తన డిప్లొమా సమయంలో బంగారు పతకాన్ని పొందాడు. ధన్బాద్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ సమయంలో బంగారు పతకాన్ని సాధించాడు. చాల మారుమూల గ్రామం నుండి ఐఐటీలో మాస్టర్ అండ్ డాక్టరేట్ పట్టా పొందినందుకు కుటుంబ సభ్యులు, తండావాసులు, గ్రామస్థులు అభినందిస్తున్నారు. ఇతను ప్రస్తుతం నేషనల్ ఇనిస్ట్యూట్ అఫ్ టెక్నాలజీ తాడెపల్లిగూడెం ఆంధ్ర ప్రదేశ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడు.

## రాష్ట్ర ముదిరాజ్ మహాసభలను విజయవంతం చేయాలి

### ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్

### మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



భూపాలపల్లి టౌన్ సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ముదిరాజ్ మహాసభలను విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆకుల సుభాష్ మాట్లాడుతూ ఈనెల 24న ఉమ్మడి వరంగల్ లో 6 జిల్లాల ముదిరాజ్ ముఖ్యనాయకుల విస్తృత సమావేశం జరుగుతుందని.ఈ సమావేశానికి ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర ప్రసాద్ ముదిరాజ్ లు ముదిరాజ్ నాయకులను ఉద్దేశించి భవిష్యత్తు కార్యాచరణ పై వివరణ ఇస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దబ్బేట నగేష్ ముదిరాజ్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు జంగిడి శ్రీనివాస్ ముదిరాజ్, నర్సయ్య ముదిరాజ్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ధోని అంజయ్య ముదిరాజ్ జిల్లా నాయకులు ఎంపీటీసీ ఘంటా గోపాల్ ముదిరాజ్ ఎదుల శ్రీధర్ ముదిరాజ్ ఆకుల దామోదర్ ముదిరాజ్, గణపురం మండల అధ్యక్షులు అల్లం స్వామి ముదిరాజ్ మాల రవి ముదిరాజ్ టేకుమట్ల మండల ఇంచార్జ్ అనవేణి మొగిలి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమణకు గురవుతున్న ఆర్అండ్బి రోడ్ స్థలం

కేసముద్రం, సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి జ్యోతిరావు పూలే సెంటర్ వరకు ఉన్నటువంటి ఫ్లైఓవర్ సంబంధించిన ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణకు గురవుతుందని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరిశేఖర్, మండల సహాయ కార్య దర్శి మంద భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఫ్లైఓవర్ ను సందర్శించారు.ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడు తూ.. భవిష్యత్తులో ప్రయాణికుల నిమిత్తం రోడ్డుకు విస్తరణ చేయాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఇట్టి స్థలాన్ని కొంతమంది ఆక్రమణ గురిచేస్తూ నిర్మాణం చేపడుతున్న సంబంధిత అధికారులు చోద్యంగా చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోకపోవడం లోపల ఆంతర్యం ఏమిటని, ఈ భూమి ప్రజల కోసమా లేక వ్యాపారస్తుల కోసమా అని వారు ప్రశ్నించారు.తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షేక్ ఇమామ్ ,జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మట్టి గణపతిని పూజిద్దాం

### వేముల బాబ్జి



నెల్లికుదురు సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య): గణపతి నవరాత్రి ఉత్సవాలలో మట్టి గణపతి కొలువు తీరాలని అత్యంత భక్తిశ్రద్ధలతో మట్టి గణపతిని పూజించాలనిఎస్త్స చిర్ర రమేష్ బాబు, ప్రముఖ వ్యాపారవేత వేముల బాబ్జి అన్నారు.శుక్రవారంమండల కేంద్రంలోని మహాదేవ్ డిమార్ట్ యాజమాన్యం పర్యావరణాన్నిరక్షించే దిశగాప్లాస్టర్ ఆఫ్ పారిస్ కు బదులుమట్టితోతయారుచేసిన గణపతివిగ్రహాలను ఉచితంగాపంపిణీ చేసే కార్యక్రమాన్ని ఎస్త్స రమేష్ బాబు,ప్రముఖ పారిశ్రామికవ్యాపారవేత వేముల బాబ్జి చేతుల మీదుగావేరువేరుగా ప్రారంభించారు.అనంతరండి మార్ట్ యాజమాన్యంతో కలిసి వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వాతావరణ పరిస్థితి దుర్భరంగా మారిందని పర్యావరణాన్ని సంరక్షించే విధంగా మన చర్యలు ఉండాలి కానీ మరింత దుర్భరంగామనమే మార్చుకోకూడదని అన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తోతయారు చేసే విగ్రహాలను కొనుగోలు చేయకుండా మట్టి విగ్రహాలనుగణపతి నవరాత్రి మండపాలలో కొలువుదీర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లక్ష్మీనారాయణ, రాజు,సబిన్ ,నగేష్, శ్రీకాంత్, నాయకులుకొప్పు శ్రీను,డాక్టర్ సుధాకర్,వెన్నం సుధాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ దంపతుల దాతృత్వం

### బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

కేసముద్రం,సెప్టెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ దంపతులు వరద ముంపు బాధితులకు ఉచితంగా బియ్యం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేసముద్రం పట్టణంలోని అనేక వీధులలో పలువురి ఇండ్లలోకి వరద నీరు వచ్చి బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులతో పాటు గృహంలోని వస్తువులు పూర్తిగా పాడైపోయాయి.స్పందించిన మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ దంపతులు శుక్రవారం కేసముద్రం స్టేషన్ ప్రాథమిక పాఠశాల పక్క వీధి లోని, కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ సమీపంలోని సుమారు 30 వరద బాధిత కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుజాత హరీష్ నాయక్ దంపతులను ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బానోత్ బుడ్డా నాయక్, ముత్యాల శివకుమార్, మహమ్మద్ అలీ,మహమ్మద్ రఫీ, శీలం సత్యనారాయ ణ, నల్ల కిరణ్ కుమార్, నర్సింగం వెంకటేశ్వర్లు, బానోత్ దేవేందర్,గొట్టం



లక్ష్మీనారాయణ, ముల్క మురళి, టెంట్ హౌస్ మురళి, గుగులోత్ వీరన్న, బానోత్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పేదలు గృహ జ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలి

### శంకేసి మల్లికార్జున్ - డిఈ వరంగల్



గీసుగొండ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్ (సూర్య) : పేదలు నూతన విద్యుత్ కనెక్షన్ పొంది గృహజ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని శంకేసి మల్లికార్జున్ డి ఇ వరంగల్ టీజీ ఎన్పీడీసీల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూపాయలు 938 లకే 500 వాట్స్ వరకు ఇస్తామని అన్నారు. శుక్రవారం గొర్రెకుంట, ధర్మారం, మామునూరు గ్రామాలలో గ్రామస్తులతో సమావేశం జరిపి అర్హులైన వారికి ఉచితంగా గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్స్ అందజేస్తామని పేర్కొన్నారు.వరంగల్ డివిజన్ పరిధిలో అర్హులైన నిరుపేదలకు మీటర్లు అందించేందుకు ఇప్పటికే ఉపకేంద్రాల పరిధిలో అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నగదు చెల్లింపులకు రసీదు పుస్తకాలు సైతం అందజేయటం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో మార్త సర్వేశ్వర్ ఏడిఇ శంభునిపేట, గోపు కమలాకర్ ఏ ఏ ఓ .ఏ .జే .మిల్స్ వరంగల్,మధుకర్ ఏ ఇ.గొర్రెకుంట, సురేందర్ఏఇ ,మామునూరు,ఓ ఎం సిబ్బంది పాల్గొన్నారు.మరిన్ని వివరాలకు విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

### శాయంపేట మండల తహసిల్దారుగా కల్వాల సత్యనారాయణ



శాయంపేట, సెప్టెంబర్ 6, ( సూర్య న్యూస్ ) : శాయంపేట మండల నూతన తాసిల్దారుగా కల్వాల సత్యనారాయణ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. పరకాల డివిజన్ ఎఫ్ సి ఐ లో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేసిన సత్యనారాయణ ప్రమోషన్ పై శాయంపేట తాసిల్దారుగా బదిలీ పై వచ్చారు. ఇక్కడ తాసిల్దార్ గా విధులు నిర్వహించిన జె సుభాషిని హనుమకొండ ఆర్డీవో కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. కొత్తగా వచ్చిన తహసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది పూల మొక్క ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ సిబ్బంది ఒకరికొకరు సమన్వయంతో పనిచేసి కార్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని, ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, ఎమ్మార్వై శరత్ కుమార్,ఆర్ ఐ రమేష్, సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన వరద బాధితులకు చేయూత

### నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం బృందం



నెల్లికుదురు సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్(సూర్య): ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా నిరాశ్రయులైన వరద బాధితులకుతమ వంతు సహకారం అందించామని నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు.శుక్రవారం మండలంలోని రావిరాల గ్రామంలో తొర్రూరుఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ ఆధ్వర్యంలోకాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ,డి ఐ ఓ మదార్ ,మండల స్పెషల్ ఆఫీసర్ మరియన్న,తహసిల్దార్ కే రాజుచేతుల మీదుగా సుమారు 140 కుటుంబాలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ని ఆదర్శంగా తీసుకొనిదాతలు ముందుకు వచ్చి రావిరాల గ్రామానికిసహాయం అందివ్వాలని కోరారు.ఈ గ్రామాన్ని ఎన్ఎస్ఎస్ దత్తత తీసుకొని మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని,దసరా సెలవులలో ప్రత్యేక క్యాంపు నిర్వహించ డానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అరిగాకుటీ శ్రీనివాస్ రెడ్డి,అధ్యాపకులు బండిశ్రీనివాస్,బంటు కవిరాజు,రఘురాం,లాడే మహేందర్, భూక్య నాగేశ్వరరావు,ఎనమల సుధాకర్,కక్కెర్ల రామ్మూర్తి,దేశెట్టియాకన్న,ఉప్పలయ్య, మల్లేష్ ,కక్కర్ల రామ్మూర్తి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులను పరామర్శించిన డాక్టర్ విజయ చందర్ రెడ్డి

పరకాల రూరల్ సెప్టెంబర్ 6 మేజర్ న్యూస్: నడికుడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన కేంద్రం బిజెపి సీనియర్ నాయకులు కోకిస రవి వారి భార్య రాధిక అనారోగ్యంతో రోహిణి ఆసుపత్రిలో వైద్యం పొందుతుండగా విషయం తెలుసు కున్న బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి అనారోగ్యంతో వైద్యం పొందుతున్న బాధితురాలని పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలియజేస్తూ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలియజేశారు.

## గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి

### ఎస్ఐ శ్రావణ్ కుమార్



రాయపర్తి ఆగస్టు 6(మేజర్ న్యూస్ సూర్య): గణేష్ విగ్రహా లను ప్రతిష్టాపన చేసే కమిటీ నిర్వాహకులు పలు జాగ్రత్తలు సూచనలు పాటించాలని ఎస్సై శ్రావణ్ కుమార్ కోరారు శుక్ర వారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితిని పురస్కరించుకుని మండ లంలోని వినాయకుని విగ్రహాలను ప్రతిష్టాపన చేసే నిర్వాహ కులు ప్రతి ఒక్కరు పోలీసుల అనుమతి తీసుకోవాలని పలు సూచనలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు గ్రామాలలోని ఇరుకైన రోడ్డుపైన ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించే మార్గంలో విగ్రహాలను పెట్టకూడదన్నారు విగ్రహ ప్రతిష్టాపన మండపాలలో డీజేలకు మైక్ సెట్ లకు అనుమతులు లేదు అన్నారు మండపాలు గాలివానకు నేలపై పడకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు మండపం వద్ద ముగ్గురు వాలెంటైర్స్ ఉండాలన్నారు వినాయకుని మండపం వద్ద చిన్న చిన్న బాక్సులు పెట్టుకొని భక్తి పాటలు మాత్రమే వేసుకోవా లన్నారు ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పాటించినట్లయితే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు విద్యుత్ శాఖ అధికారుల అనుమతులు తీసుకొని మండపానికి విద్యుత్ను వినియోగించుకోవాలన్నారు

## మృతుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ. 35 వేల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట సెప్టెంబర్ 6 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట గ్రామానికి చెందిన పున్నం రాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. తనతో పాటు చదువుకున్న తోటి మిత్రులు మృతుడి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి రూ. 35 వేలు ఆర్థిక సహాయంతో పాటు 75 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు కాసుల రవికుమార్, దొంతి సతీష్ గౌడ్, మంద రమేష్, ఆరె మహేందర్, నాంపెల్లి కృష్ణమోహన్, అడుప బాలకృష్ణ, రఫీ, నన్నెబొయిన రమేష్, అమ్మ రాజేష్, భూషబోయిన సతీష్, రాజిరెడ్డి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

### డ్వాక్రా సంఘ మహిళలకు కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు



వెంకటాపురం నూగూరు సెప్టెంబర్ 6 సూర్య మేజర్ న్యూస్: ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా రావడం వల్ల విష జ్వరాలు చాలా మందికి వస్తున్నాయి. ఆర్. ఏం.పి డాక్టర్ సాంబశివమూర్తి అన్నారు వెంకటా పురం మండలం విజయపురి కాలనీలో సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన సదస్సు డ్వాక్రా మహిళలకు కాఫెడ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి. ఆర్. ఏం.పి డాక్టర్ సాంబశివమూర్తి హాజరై మాట్లాడుతూ మీ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశా రు. దోమలు రాకుండా దోమతెరలు వేసుకోవాలని. ఇంటి చుట్టుప క్కల ఏమైనా నీరు నిల్వ ఉంటే శుభ్రంగా చేసుకోవాలని తెలియ జేశారు. . కాచి చల్లార్చిన నీళ్లను తాగాలని పరిశుభ్రమైన బట్టలు వేసుకోవాలని ఇంటి చుట్టూ మురుగునీరు చేరకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంత్ యానిమేటర్స్ పద్మ, ఇందిరా,ఉషా ప్రశాంత్, నరేష్, గ్రామస్తులు 70 మంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

### నాలుగు లక్షలు నలభై ఐదు వేల పిక్స్ డిపాజిట్ బాండ్ అందచేత

టేకుమట్ల సెప్టెంబర్ 06 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన ఉద్దమారి తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణిం చగా విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు ( సీడ్స్ ఉద్యోగులు) నాలుగు లక్షలనలబై ఐదు వేల రూపాయల పిక్స్ డిపాజిట్ బాండును మృతుడి కుమార్తె ఆద్య శ్రీ పేరిట జమ చేయడం జరిగిందని అట్టి బాండును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఓ ప్రైవేటు సీడ్స్ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగ అకాల మరణం చెందిన బాధగా ఉందని అతని కుటుంబానికి ఆర్థిక చేయూతనిచ్చే కోసం వివిధ ప్రైవేట్ సీడ్స్ కంపెనీలో పని చేసే ఉద్యోగుల అందరం కలిసి ఖర్చుల నిమిత్తం ముప్పై వేల రూపాయలు నగదు మృతుడి భార్యకు అందజేసినట్లు వారు తెలిపారు. తిరుపతి కుటుంబానికి తోటి స్నేహితులమైన మేము అందరం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని, ఎలాంటి కష్ట కాలంలోనే ఆ కుటుంబానికి ఆసరాగా నిలుస్తామని తోటి వివిధ సీడ్స్ ఉద్యోగులు, ఆర్గనైజర్స్ తెలిపారు.

